ప్రతిమనిషీ
ఓ చైతన్య సంకేతం
ప్రతి జీవితం
ఓ సమాధికి అంకితం

# హిమజా రమణ కధ

## అంతరంగాన్వేషణ

ఉదయంనుంచీ వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. తెల్లటిమబ్బులు ఆకాశాన్ని, సూర్యుడ్ని కప్పేస్తూ దోబూచులాడుతున్నాయి. కాసేపు ఎండ, కాసేపు నీడ అప్పుడప్పుడూ సన్నని తుంపర్లు.

ఆ వాతావరణంలోని ఆహ్లాదానికి ముగ్ధుడయ్యే స్థితిలో లేదు రవీంద్ర. బాల్కనీలో కుర్చీవేసుకుని కూర్చున్నాడు. ఉదయంనుంచీ తెరలు తెరలుగా నొప్పి వచ్చి ప్రాణాలు తోడేస్తున్నట్లుగా ఉంది. నోట్లోంచి రెండు మూడుసార్లు రక్తం కూడా పడింది.


అందుకే ముందు జాగ్రత్తకోసం నిన్న సాయంత్రమే డాక్టర్ దగ్గరకు వెళ్ళి మందులు తెచ్చుకున్నాడు. నిన్నసాయంత్రం కారులో వస్తూంటే... అబ్బా! ఎంత హృదయవిదారక దృశ్యం. తన ముందే విసురుగా వెళుతున్న లారీ క్రింద ఓ చిన్న పిల్లవాడు పడి చనిపోయాడు. చక్రం తలమీద నుంచీ వెళ్ళిపోవటంవల్ల తల అంతా చితికిపోయి గుర్తుపట్టడానికి వీలులేకుండా వుంది. కనీసం 'అమ్మా!' అన్న శబ్దం కూడా ఆ పసివాడి నోట్లోంచి వచ్చినట్లుగా లేదు.

'ఓ మరణ దేవతా! నువ్వు మనిషి దగ్గరకు త్వరగా రావటానికి కావాల్సిన ఖచ్చితమైన అర్హతలేమిటో కాస్త చెప్పవూ...

ముక్కు పచ్చలారని పసివాడిని నిముషంలో తీసుకుపోయావు. నన్ను అనుక్షణం క్షోభ పెడుతున్నావు. ఏ క్షణాన ఎవరిని ఎలా తీసుకు వెళతావో అర్థంకాని నువ్వు...'

తెరలు తెరలుగా నొప్పి

నకరం ఎక్కడో ఉందని చెప్పుకుంటూ



రు గానీ మానవ జీవితమే ఒక నరకం అని తెలుసుకోలేదు మనిషి.

అనుక్షణం బాధగుండెల్ని పిల్చిపిప్పి చేస్తూవుంటే ఇంతకంటే నరకం ఎక్కడుంది? నిముషాలు గంటల్లా గడుస్తున్నాయి. కాసేపు ప్రశాంతత. కాసేపు నరకం. ఈ బాధను ఇలా భరిస్తూ. ఇంకా ఎన్ని నెలలు గడపాలి? లేదు. తనుగడపలేదు. ఈ

బాధను భరించలేదు. తనువెంటనే చచ్చిపోవాలి. ఎలా?

రాత్రిపూట హాయిగా నిద్ర పట్టడానికి ఇచ్చిన నిద్ర మాత్రలు గుర్తుకు వచ్చాయి. నిజమే మత్తుతో నిండిన శాశ్వత నిద్ర. ఆ నిద్రలో హాయి అయిన మరణం...

తను చచ్చిపోతున్నాడు కొద్ది గంటల్లో... ఈ ఆలోచన ఎప్పుడైతే మనస్సులోకి వచ్చిందో మనసు ఆనందంతో ఊయల ఊగసాగింది. మరణం అంటే మానవుడు ఎందుకు అంతగా భయపడి పోతున్నాడో అర్థంకాని విషయం.

పుట్టిన దగ్గరనుంచి బ్రతుకుభయం. ప్రాణాలు నిలుపుకోటానికి, కడుపునింపుకోడానికీ ఎంత ఆరాటం? ఎంత పోరాటం? అవహేళనల మధ్య, అవమానాలమధ్య ఎంముకు శ్లేషంలో పడిన ఈగలా కొట్టుకుంటున్నాడు? ఎందుకీ దౌర్భాగ్యపు పరిస్థితులతో రాజీపడతాడు?

ఓ మనిషీ! ఈ తల్లీదండ్రీ భార్యాపిల్లలు సోదరులు బంధువులు స్నేహితులు వీళ్ళెవరూ శాశ్వతంకాదు.

శాశ్వతమైనది ఒకటే. అదే మరణం. పాపాయి బోసినవ్వులా ఉండకపోవచ్చు. విరబూసిన గులాబీల్లా అందంగా ఉండకపోవచ్చు. అమ్మ ఒడికన్నా తియ్యగా ఉండకపోవచ్చు. భార్య కౌగిలికన్నా హాయిగా ఉండకపోవచ్చు. కానీ! భయంకరంగా కనిపించే ఈ మరణంలో శాంతివుంది. సౌఖ్యం వుంది. నిశ్శబ్దమైన ఆహ్లాదం వుంది.

మరణించిన తరువాత ప్రతి మనిషీ అనుకుంటాడేమో ఇన్నాళ్ళు తను ఎందుకు మరణించలేదని!

అనుభవం జీవితాన్ని అన్వేషిస్తుందేమో! లేకపోతే తన బుర్రనిండా ఎన్ని ఆలోచనలు. ఎన్నో విషయాల్లో ఏదో అన్వేషణ చేయాలనుకున్నాడు తను. అన్వేషి కావాలనుకున్నాడు. కానీ తన అన్వేషణ పూర్తికాక ముందే తను మరణిస్తున్నాడు.

చేతిలోని గ్లాసును టేబుల్‌పై పెట్టి క్రిందికి వచ్చాడు రవీంద్ర. చుట్ట కాల్చుకుంటూ కూర్చున్న నాగయ్య రవీంద్రని చూసి "ఏంటి బాబూ కిందకి వచ్చారూ?" అంటూ అమాయకంగా అడిగాడు.

పాపం పిచ్చివాడు తను మేడ మీద హాయిగా పడుకొని ఉన్నానని అనుకుంటున్నాడు.

"నాగయ్యా ఆ పాట?"

"అదా బాబూ... చెరుకు తోటల కాడ శ్మశానం దిబ్బలేదూ అక్కడ ముసల్ది పాడుతుంది లెండి.

గబగబా గెస్ట్‌హౌస్‌లోంచి బయటకు వచ్చాడు రవీంద్ర.

"చీకట్లో ఎక్కడికి బాబూ! నేనూ వస్తాను ఉండండి" వెనకనుంచి నాగయ్య కేకపెట్టాడు.

"రావద్దు నాగయ్యా, నేను ఇప్పుడే వస్తాను" అంటూ నాగయ్య మాటలు వినిపించుకోకుండా వడివడిగా చెరుకు తోటలవైపు అడుగులు వేశాడు రవీంద్ర.

* * * * *

చెరుకుదు చెట్లుతల విరబోసుకున్న దెయ్యాల్లా వున్నాయి చీకట్లో. మసక వెలుతురులో దారి ఏదో తేలికుండా నడుస్తున్నాడు.

సన్నగా ఆ పాట వినబడుతున్న వేపుకి. కాస్సేపటికి సన్న వెలుగు కనిపించింది వెలుగుకి దగ్గరగా వచ్చాడు.

ఆ రాత్రి వేళ తలపండిన ఓ వృద్ధురాలు తాటాకుల మంట పెడుతూ పొయ్యిమీద ఏదో వండుతోంది.

నరసంచారంగానీ, మరో పాకగానీ లేని ఆ ప్రాంతంలోవున్న ఒకే ఒక్క మనిషి, అదీ ఆడమనిషి! ఆ మనిషిని చూసి ఒక్కసారి ఆశ్చర్యపోయాడు రవీంద్ర.

ముడుతలు పడిపోయి ఆ శరీరంలో తోళ్ళు వ్రేలాడుతున్నాయి. చెవులకి పెట్టుకున్న కమ్మల బరువుకి చెవులు సాగిపోయాయి. కమ్మలు కూడా ఊడిపోయే విధంగా వ్రేలాడుతున్నాయి. ముడుతలు పడ్డ ముఖం లోనుంచీ 'మేం ఇక్కడే వున్నాం' అన్నట్లుగా లోపలికి పోయిన కళ్ళు తొంగి చూస్తున్నాయి

ఎదురుగా వున్న మనిషిని చూసి కళ్ళు చికిలిస్తూ "ఎవరు?" అంది ముసల్ది.

"నేను ఓ బాటసారిని అవ్వా! నీ పాట వినిపించి ఇటుకేసి వచ్చాను. అయినా ఊరంతా అటువేపు వుంటే నీ పాక ఒక్కటీ ఈ స్మశానానికి దగ్గరగా వుందేం?" అడిగాడు రవీంద్ర.

ముసల్ది చిన్నపాటి బోసినవ్వు నవ్వి.

"పిచ్చివాడా! అసలు ఊరంతా ఇదివరకు ఇటే వుండేది. ఇప్పుడు ఆ జనం అంతా పాక తీసుకున్నది ఒకప్పుడు స్మశానం. గవర్నమెంటు అటువేపు కంకరరోడ్డు పరిచే సరికి అంతా అటుకేసి పరిగెత్తి ఈ ప్రాంతాన్ని స్మశానం చేశారు."

వత్తి పలుకుతూన్న ఆమె పలుకుల్లో 'ఈ పిచ్చి జనం నాగరికతా వ్యామోహంలో పడి ఆచారాల్ని, మంచితనాన్ని స్మశానంగా మారుస్తున్నారు' అన్న భావం ద్యోతకమవుతోంది.

"కూకో" అంటూ రవీంద్రకి నులకమంచం చూపించింది. ఆమె అన్న పదం కాస్త మోటుగా వున్నా మమకారం ధ్వనించింది. కుక్కి మంచం మీద కూర్చున్నాడు. 'పంచ



భక్ష్య పరమాన్నాలు తినేవాడికి గంజినీళ్ళు తాగే అనుభూతి.'

"నీకెవ్వరూ లేరా అవ్వా?"

రవీంద్ర మాటలు వింటూనే అవ్వముఖం లో ఏదో చెప్పనలవికాని బాధ. సన్నటి వెలుగులో ఆ ముఖం విషాదవర్ణం దాల్చింది.

"లేకేం! నేనంటే ప్రాణాలు ఇచ్చే మా మావవున్నాడు. ప్రేమించే బిడ్డ వున్నాడు. కానీ, ఆ ఇద్దర్నీ అన్నం పెట్టే ఆ సంద్రమయ్యే పొట్టన పెట్టుకున్నాడు. గాలివాటం బాగా లేదు. వేటకి వెళ్ళొద్దు అని చెబితే వినకుం డా వెళ్లారు. అంతే, మళ్ళీ తిరిగి రాలేదు" పొయ్యిలో మంటలు పైకి ఎగదోస్తూ చెప్పిం ది.

అవ్వ జీవితం ఎంత విషాదం? మొగుడు కొడుకూ పోయినా భయంకరమైన ఈ వార్ధక్యంతో జీవితాన్ని నెట్టుకువస్తోంది. ఈ మెకు చచ్చిపోవాలనిపించడంలేదా?

"అవ్వా ఈ జీవితంపై నీకు విసుగు పుట్టి చచ్చి పోవాలని పించటం లేదా?" ఆలోచిస్తూ అనాలోచింతంగా పైకే అనేశాడు

జీవితాన్ని కాచి వడపోసిన వేదాంతిలా అవ్వ చిన్నగా నవ్వింది. ఆ నవ్వులో వర్ణించి చెప్పనలవి కాని స్థితి.

"చచ్చిపోవటం ఎవరి చేతుల్లోవుంది పిచ్చివాడా! మనం పుట్టాలనుకొని పుడుతు న్నామా? చచ్చిపోవాలని మనం ఎన్నో ప్రయత్నాలు చేసినా ఆ మృత్యుదేవత కరుణలేనిదే మనం చావం. అందుకే గుండె ను బండరాయిలా చేసుకొని చావుకోసం ఎదురుచూస్తున్నాను. ఏదీ ఆ మృత్యుదేవత కు ఇంకా నాపై దయ కలగటంలేదు."

అవ్వ చెప్పిన మాటల్లో ఎంత నిజం వుంది. ఆ మృత్యువు వరించేవరకూ మనం చావలేం. తను చచ్చిపోవాలనుకున్నాడు. అన్ని ఏర్పాట్లూ చేసుకున్నాడు. కానీ, అవ్వపాట వినిపించటం ఏదో బలీయమైన శక్తి తనని ఇక్కడకు లాక్కురావడం విచిత్ర మే. ఆలోచిస్తూ కూర్చున్న రవీంద్ర తలపై 'టప్' మంటూ బాదం కాయపడింది. ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు. పరిస్థితి అర్థం చేసుకున్న అవ్వ చిన్నగా లేచి వంగిన నడుంతో నలుదిసెలా పరికించి చివరికి బాదంకాయను పుచ్చుకొని దగ్గరలో వున్న బుట్టలో వేసింది.

"ఈ బెట్టునాటి ఎనిమిదేళ్ళయింది. నీళ్ళు పోసి పెంచినందుకు దానికెంత విశ్వాసం. బాగా ఎదిగి నాకు ఇంత నీడను ఇస్తుంది. కాయల్ని ఇస్తుంది. కపటం తెలీని త్యాగం అంటే చెట్లదే. మనకు కోసం పుట్టి మనకిన్ని పళ్ళూ కాయలూ ఇచ్చి చివరకు చచ్చిపోయి కూడా మన ఉపయోగపడుతు న్నాయి. కానీ, ఈ మనుష్యులు ఏం చేస్తున్నారు! ఒకరికి ఇంత నీడ ఇవ్వాలంటే ఏడుస్తారు. తన ఇల్లు, తన భార్యా, బిడ్డలూ, తనవాళ్ళూ, ఇదే మనిషి ప్రపంచం. అందు కే మనిషి చచ్చిపోయిన ఒక్కరోజుకే వాడిదే హం కుళ్ళి కంపుకొడుతుంది. ఎవరూ దహనం చేయకపోతే కుళ్ళి పురుగులు పట్టి హీనతిహీనావస్థలో చివికి పోతుంది. దేనికీ పనికిరానిది మానవ శరీరం. పుట్టి చచ్చిపోవ డంలో ఏం గొప్పవుంది. చీమ పుడుతుంది.

దోమ పుడుతుంది. కానీ తెలివిగల మనిషిగా పుట్టినందుకు మనం బ్రతికి వుండగానే నలుగురికి సాయపడాలి.''

అవ్వ చెప్పిన మాటల్లో ఎంత గొప్ప నిజం వుంది. నిజమే తను లక్షాధికారిగా పుట్టాడు. లక్షాధికారిగా పెరిగాడు. మరి తను ఎవరికి సహాయం చేశాడు? మళ్ళీ ఆలోచనలు భగ్నం చేస్తూ బాదంకాయ మళ్ళీ ఒకటి పడింది. ఈసారి తనే ఆ కాయతీసి భద్రంగా అవ్వకు అందించాడు. అవ్వ జాగ్రత్తగా బుట్టలో వేసింది.

''ఆ కాయలన్నీ ఏం చేస్తావు అవ్వా?''

''ఉదయంపూట శంకరం మాస్టారు ఇంటికి చదువుకోటానికి చాలామంది పిల్లలు వస్తారు. ఆ చిన్నారి పిల్లల చేతుల్లో ఈ కాయలు పెడితే వాళ్ళ ముఖాల్లో ఎంత వెలుగు. 'అవ్వా నాకు ఒక కాయ ఇవ్వవూ అంటూ ముద్దుముద్దుగా అడుగుతుంటే ఎంత తృప్తి ఎంత ఆనందం అందుకే వీటిని ఇలా భద్రం చేస్తున్నాను.''

విశాలమైన అవ్వ హృదయానికి జోహారులు అర్పించాడు. మనసులోనే ''వెళ్ళొస్తా అవ్వా...'' అంటూ లేచాడు.

''జాగ్రత్త బాబూ, చీకట్లోపడి వచ్చావు. పురుగూ పుట్రా వుంటాయి. మరీ చీకటిగా వుంటే ఈ గుడిసెలోనే పడుకో రేపు ఉదయం పోవచ్చు'' ''ఫర్వాలేదులే అవ్వ...' అన్చెప్పి బయలుదేరాడు.

అవ్వను కలుసుకోవడం ఒక చిత్రమైన అనుభూతి. తను ఇంతకుముందు చచ్చిపోవా లనుకున్నాడు. ఇప్పుడా భావన లేదు. ఉండేది కొద్దికాలం అయినా వీలైనంత సాయం చేయగలగాలి. పదిమంది గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలి. అందుకు ఏం చేయాలి?'

* * * * *

ఉదయంనుంచి ఆకాశం మేఘావృతమై వుంది. చల్లటి హోరుగాలి విసురుగా వీస్తోంది. అప్పుడప్పుడు సన్నగా వానచినుకులు పడుతున్నాయి.

రవీంద్ర బాల్కనీలోకొచ్చాడు.

వాతావరణం కొంత ఆహ్లాదకరంగానూ, కొంత భయంకరంగానూ వుంది. విసురుగా వీచేగాలికి నిలబడలేకపోయాడు. కానీ, అంద



## మాజీ

పార్క్‌లో రేవంత్ అడిగాడు శమంతని—

''ఇక్కడి కొచ్చినప్పుడల్లా వేరుశనక్కాయలు కొంటుంటావ్! నీకు అవంటే అంతిష్టమా?''

''కాదు...''

''మరి?''

''పాపం ఆ శనక్కాయలమ్మే వ్యక్తి నా మాజీ ప్రియుళ్ళే!'' తక్కువ అనేసి నాలుక్కరుచుకొంది శమంత.

—మోటూరి రాధ (సికిందరాబాద్)

మైన ఆ వాతావరణంలోని హాయిని అనుభవిం చాలన్న తహతహ గుండెలనిండా వుంది.

శివాలయం తలుపులు పాతకాలం నాటిగ డి ఊడి పోయి గాలికి ఊగిపోతూ వుంటే గంటలు 'గణగణ' మంటున్నాయి. దూరం గా సన్నటి వెలుగులో భీకర గర్జన చేస్తూ సముద్రుడు ఎగిరెగిరి పడుతున్నాడు. ఉవ్వె త్తున లేచిన పెద్దపెద్ద అలలు ఒకదానివెంట ఒకటి పరుగులు తీస్తూ ఒడ్డును తాకుతున్నా యి.

అలాగే చూస్తూ నిలబడిపోయిన రవీం ద్ర తన్మయత్వంలో తను సన్నటి వర్షానికి నతడిచిపోయింది కూడా చూసుకోలేదు.

"అయ్యో! అదేమిటి బాబూ వానలో తడుస్తూ నిలబడ్డారు. లోనికిరండి. అసలే నలతగా వున్నారు" నాగయ్య మాటలకు ఈ లోకంలో కొచ్చాడు.

వళ్ళంతా ముద్దగా తడిసి హాయిగా వుంది. చాలామంది వర్షం రాగానే ఏదో హడావుడిగా గబగబా ఏ నీడకో చేరతారు. కానీ వర్షంలో తడుస్తూ వుంటే ఎంత హాయి! ఎంత పెద్ద వయసువాడైనా వానలో తడిసేసరికి పసితనపు చిలిపి ఊహలు పొంగుకొస్తాయి. చిన్నగా నవ్వుకుంటూ లోప లికి వచ్చాడు.

నాగయ్య టర్కీ టవల్ అందించాడు. రవీంద్ర వంటికి అతుక్కుపోయిన లుంగీ చొక్కావిప్పి పొడి లుంగీకట్టుకున్నాడు. కా సేపటికి నాగయ్య వేడివేడి టీ అందించాడు. టీ తాగి ఈజీ చైర్‌లో కూర్చొని పరిసరాలు గమనిస్తూవుంటే మనసు హాయి గా వుంది. అప్పటివరకూ అతనిలో నిద్రపో తున్న కవి నిద్రలేచాడు. ఎదురుగా ప్రకృతి కనిపిస్తోంది. విశ్వం అంతా తనదే అన్నట్లుగా నవ్వులు విరబోస్తోంది. కాగితం కలం అందు కున్నాడు.

"ప్రతి మనిషీ
ఓ చైతన్య సంకేతం
ప్రతి జీవితం
ఓ సమాధికి అంకితం
జననం
ఒక సుప్రభాతం
మరణం
ఒక సంధ్యాగీతం
మధ్యలో జీవితం
సుఖదుఃఖాల వ్యాకరణానికి
అనుభూతుల మనఃశాస్త్రం..."

తనకు తోచినట్లు వ్రాశాడు. ఏదో తృప్తి... ఆనందం... కాస్సేపు మళ్ళీ... ఒంటరితనం... గుర్తుకు వచ్చింది.... అ మ్మా నాన్నా గుర్తుకు వచ్చారు. తన జబ్బు వాళ్ళనెంత కృంగదీసిందో వాళ్ళెంత కుమిలి పోతున్నారో....

ఈ మనసులు ఎందుకింతగా పిచ్చిభ్రమ ల్నీ, మమతల్నీ, ప్రేమల్నీ గుండెనిండా నింపుకుంటాయి? ఈ పుట్టడం చావడం.. అనుక్షణం అశాశ్వతమైన జీవితాన్ని వెనకవుం చుకొని తనదే ఈ ప్రపంచం అయినట్లు, వీళ్ళంతా తనవాళ్ళే అయినట్లు చిత్తుకాగితా ల్లాంటి డబ్బుకోసం సంఘంలో కీర్తికోసం... పేరుకోసం... హీనంగా మానసికంగా... జారి... దిగజారి...

అతని ఆలోచనలు అతనికే నవ్వు తెప్పించాయి. రవీంద్ర మళ్ళీ ఆలోచనలోప

డి పోయాడు.

తను మరణానికి సమీపంలో వున్నాడు. కాబట్టి తనకి ఈ లోకం, ఈ బంధాలు అశాశ్వితంగా కనిపిస్తున్నాయి. నాణానికి ఒక వైపే ఆలోచిస్తున్నాడు. మరోవైపు?

మనిషి ఆశాజీవి. ఏదో సాధించాలన్న పట్టుదలే చంద్రమండలం మీద కాలు మోపే పరిస్థితికి తీసుకొచ్చింది. తనకున్న మేధాసంపత్తిని మరింత విస్తృతం చేసుకొని సైన్సు సహాయంతో భువనాంతరాలలోకి మానవుడు ఎదిగిపోతున్నాడు.

పుట్టాను... పుట్టాము కనుక బ్రతుకుతున్నాను. అన్న నిర్లిప్తత ప్రతి మనిషిలో చోటుచేసుకుంటే ఈ ప్రపంచం మరోలా వుండేది. ఏదో సాధించాలన్న జిజ్ఞాస మానవుని మహనీయుని చేసింది. ఆ శక్తితోనే మానవుడు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నాడు. శాస్త్రరీత్యా పైకెదిగిపోతున్న మానవుడు నైతిక ప్రవర్తనలో మాత్రం దిగజారిపోతున్నాడు.

ఆలోచిస్తూనే రేడియో ఆన్ చేశాడు.

"తుఫాన్ హెచ్చరిక. బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన వాయుగుండం తుపాన్‌గా మారి నేటి ఉదయం మచిలీపట్నానికి దక్షిణంగా రెండు వందల ఇరవై కిలోమీటర్ల దూరాన కేంద్రీకృతమై వుంది. ఇది ఉత్తరంగా పయనించి నేటి రాత్రి మచిలీపట్నం దగ్గర తీరాన్ని దాటవచ్చును. దాని ప్రభావం వల్ల రానున్న ఇరవై నాలుగు గంటల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముంది. కాకినాడ, విశాఖపట్టణం, మచిలీపట్నం రేవుల్లో తీవ్ర ప్రమాద సంకేతాలు ఎగురవేశారు. సముద్రమంతా అల్లకల్లోలంగా వుంది. అలలు ఏడు, ఎనిమిది మీటర్ల ఎత్తుకు ఎగిసిపడతాయి. తీరప్రాంతాల్లోని పల్లపు ప్రాంత వాసులందరినీ సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్ళవలసిందిగా జిల్లా కలెక్టర్ హెచ్చరిస్తున్నారు. రేడియో కట్టేశాడు రవీంద్ర.

"తుపాన్" ప్రకృతి మానవుడి మీద ప్రకటించిన యుద్ధం. నువ్వు నన్ను జయిం



## రంగుల మందు

చైనాలో మొదట్నించీ మూలికావైద్యానికి ఎంతో ప్రాముఖ్యత వుంది! భయంకర వ్యాధి 'ఎయిడ్స్'కు కూడా చైనా 'మూలికా మందు'ను రూపొందించగల్గడమే అందుకు నిదర్శనం. 300 మూలికల సమ్మేళనంతో తయారుచేసిన 'టాచ్' అనబడే ఈ మందును తెలుపు, పసుపు, ఎరుపు, ఆకుపచ్చరంగుల్లో మార్కెట్‌లో ప్రవేశపెట్టారు! వ్యాధి లక్షణాల్నిబట్టి కావలసిన 'రంగు' మందును వేసుకోవాలి! ప్రాథమిక ఫలితాలు ఆశాజనకంగా వున్న ఈ 'టాచ్' అతిత్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి రావచ్చు!

—ఆర్పీయస్

చలేవు అన్న విజయగర్వంతో చేసే చిన్న చిద్విలాసం. తుఫాన్ వస్తుందని కనిపెట్టగలిగిన మానవుడు అసలు తుఫాన్ రాకుండా చేయలేకపోతున్నాడు. కొన్ని కొన్ని ప్రకృతి రహస్యాలు కొన్ని వేల సంవత్సరాలైనా ఈ మానవుడికి అంతుపట్టవేమో.

"నాగయ్యా!"

"బాబూ..." అంటూ ఒక్క క్షణంలో నిలిచాడు.

"తుపాన్ వస్తుందట. నువ్వువెళ్ళి సముద్రం దగ్గర ఆ పాకల్లో నివసించే వాళ్ళనందరినీ మన గెస్టుహౌస్‌కి తీసుకునిరా..."

నాగయ్య చిన్నగా నవ్వాడు.

"మేడల్లో వుండే మీలాంటోళ్ళకి తుఫాన్ అంటే భయంగానే వుంటుంది బాబూ! కానీ ఆళ్ళకి ఏ భయమూ వుండదు. కూడుపెట్టే తండ్రే తమ జీవితాలను కూలదోయడు. అన్న కొండంత విశ్వాసం ప్రతివాడి గుండెల్లోనూ వుంది. మనం వెళ్ళి పిలిచినా వాళ్ళురారు. పైగా మనని పిచ్చివాళ్ళను చూసినట్లుగా చూస్తారు."

అనుభవంతో చెబుతున్న నాగయ్య మాటల్ని కాదనలేక పోయాడు. చిన్న నిట్టూర్పు విడిచి ఊరుకున్నాడు. గదిలోంచే పరిసరాలు గమనిస్తూ కూర్చున్నాడు.

రానూ రానూ గాలివేగం హెచ్చింది. బాగా చీకట్లు క్రమ్ముకున్నాయి. దూరంగా కొబ్బరి చెట్లు, సరివి చెట్లూ దెయ్యం పట్టినట్లు ఊగుతున్నాయి. కిటికీ రెక్కలు టపటపా కొట్టుకుంటుంటే కిటికీ రెక్కలు వేసేశాడు. సముద్రుడి హోరు పెద్దదైంది. గాలి హోరు పెరుగుతోంది.

వాతావరణ వివరాలకోసం మళ్ళీ రేడియో ఆన్ చేశాడు. "బర్... బర్..."మన్న శబ్దం తప్ప మరేం వినబడటంలేదు.

మొట్టమొదటిసారిగా ఆహోరుకి, ఆ గాలికి, ఆ భయంకర వాతావరణానికి గుండెల్లో సన్నటి భయం క్రమ్ముకుంది. అందుకే నాగయ్యని కూడా తన గదిలోనే వుండమన్నాడు. నాగయ్యలో ఏ భయమూలేదు. హాయిగా చుట్ట కాల్చుకుంటూ ఓ మూల కూర్చున్నాడు. మధ్యమధ్య క్రిందకు వెళ్ళి అన్నీ జాగ్రత్తగా చూసుకొని వస్తున్నాడు.

"గెస్టు హౌసులోనికి నీళ్ళు వచ్చేశాయి బాబు..." అన్నాడు క్రిందకు వెళ్ళి వచ్చిన నాగయ్య. అతనిలో కొంచెం ఆందోళన. రవీంద్ర గుండెగుభేల్‌మంది. చచ్చిపోయేవాడిలో కూడా ఎంత భయం?

ఎత్తయిన మేడలో హాయిగా కూర్చున్న తనకే ఇంత భయం వేస్తే ఇక సరి అయిన రక్షణలేక పాకలలోవున్న ఎంతోమంది పేద వాళ్ళకు భయం వుండదా? పిల్లాపాపలతో వాళ్ళు అల్లాడిపోతూ వుంటారు.

ఈ తుపాను భయంకర పిశాచికి ఎన్ని ప్రాణాలు బలైపోతాయో! నాగయ్య వెలిగించిన కొవ్వొత్తి కూడా భయం భయంగానే వెలుగుతోంది. ఎందుకో హఠాత్తుగా అప్పటికప్పుడు సముద్రము ఎలా వుంటుందో చూడాలనిపించింది గబగబాలేచి బాల్కనీలో కెళ్ళడానికి తలుపు తీయబోతుంటే—

"బాబూ ఆ తలుపెందుకు తీస్తున్నారు?" అంటూ గబగబా నాగయ్య పరిగెత్తుకు వచ్చాడు.

"ప్రళయకాల రుద్రుడిలా పరవళ్ళు తొక్కే సముద్రుడిని చూడాలని వుంది"

"వద్దుబాబూ! దెయ్యం లాంటి చీకటి తప్ప మీకేం కనిపించదు" అర్థింపుగా అన్నాడు నాగయ్య.

నాగయ్య మాట కాదనలేక ఆ ప్రయత్నం విరమించుకొని కనీసం కిటికీలోంచి అయినా చూడాలని కిటికీ తెరిచాడు రవీంద్ర. గుండెలదిరిపోయే విచిత్రశబ్దాలు హోరు గాలి కాటుకలాంటి చీకటి తప్ప ఇంకేం కనిపించటంలేదు. గాలి విసురుకి కిటికీ రెక్కల్ని పట్టుకోవటమే కష్టమై పోయింది. నాగయ్య సహాయంతో మూసేశాడు.

రవీంద్ర మెల్లగా వచ్చి మంచం మీద పడుకున్నాడు. నాగయ్య క్రింద చాపమీద పడుకున్నాడు. ఆ ఇద్దరికీ తెల్లవార్లూ కలత నిద్దురే.

ఏవేవో బీభత్స శబ్దాలు బయట ప్రకృతి విలయతాండవహేళ జరుగుతూనే ఉంది. ఆ రాత్రి కాళరాత్రిలా అనిపించింది రవీంద్రకు.

* * * * *


'నీ భీకరనృత్యాలు ఇక చాలు...'

అంటూ చీకట్లను తరిమికొట్టి వెలుగురేఖలు వచ్చాయి.

బిక్కుబిక్కుమంటూ మసక చీకట్లో పడుకున్న రవీంద్ర వెలుగును చూసి సంతోషించాడు. రాత్రి నిజంగా ఎంత భయంకరంగా గడిచింది. ఇక అసలు తెల్లవారదేమో అనిపించేటంత ఘోరమైన రాత్రి.

మెల్లగా లేచి చూశాడు. నాగయ్య కనిపించలేదు. గది తలుపులు తీసేసరికి రాత్రి బీభత్సానికి గుర్తుగా చిందరవందరగా రాలిపోయిన ఆకులు విరిగిపోయి కొమ్మలు. అలసిపోయినచెట్లు, పురిటినొప్పులు తగ్గి కాన్పు అయ్యాక సొమ్మసిల్లిన స్త్రీవలె. దూరంగా ప్రశాంతంగా రాత్రి తన ప్రతాపం చూపించి ముసిముసిగా నవ్వుతున్నాడు సముద్రుడు.

అర్ధరాత్రి తప్పతాగివచ్చి ఇంటిని చిందరవందరచేసి ఇల్లాల్ని చితకబాది, బలవంతంగా అనుభవించే మత్తుదిగేక తెల్లారి. 'రాత్రి



అసలు తాగే రాలేదని పెళ్ళాం మీద ఒట్టుపెడుతున్న అమాయకపు మొగుడిలా వున్నాడు.

రాత్రికి పగలుకు ఎంత మార్పు?

పరిసరాలు గమనిస్తున్న రవీంద్ర ఒక్కసారి ఉలిక్కిపడి లేచాడు. సముద్రం ఒడ్డున వున్న పాకల్లో ఒక్కపాక కూడా లేదు. మొండిగా వున్న గోడలు సముద్రుడ్ని చూసి వెక్కిరిస్తున్నాయి.

మేడ దిగి క్రిందికి వచ్చాడు. క్రింద నాగయ్య వరండా అంతా శుభ్రం చేస్తున్నాడు. రవీంద్రను చూడటంతోనే

"అప్పుడే లేచారా బాబూ!" అనడిగాడు

'ఆ పాకలన్నీ పడిపోయినట్లున్నాయి. మనుషులకేం ప్రమాదం జరుగలేదు కదా?'

"లేదు బాబూ. సముద్రం పోటు బాగా వచ్చేసరికి సంజీవయ్య సత్రంలో తలదాచుకున్నారట."

ప్రాణనష్టం జరగలేదన్న వార్త రవీంద్రకు కొంత మనశ్శాంతినిచ్చింది. ఆలోచిస్తున్న అతని మెదడులో హఠాత్తుగా అవ్వ మెదిలింది

అవును అవ్వ ఏమైపోయిందా! వెంటనే బయలుదేరాడు.

బురద, బురదగావున్న నేలపై అడ్డదిడ్డంగా పడిపోయిన చెట్లు దాటుకుంటూ వచ్చాడు. అవ్వకు నీడనిచ్చే బాదం చెట్టు కొమ్మలన్నీ విరిగిపోయి యుద్ధభూమిలో వాళ్ళంతా గాయాలతో నిండిన వీరుడిలా వుంది. పాక కూలిపోయివుంది.

అవ్వకోసం ఆత్రుతగా వెదికాడు. చిన్న కర్ర తీసుకొని కూలిపోయిన పాక మీద పడ్డ కొమ్మల్ని తాటాకుల్ని లాగాడు. కాస్సేపటికి కూలి కప్పడిపోయిన ఆకుల క్రింద వుంది అవ్వశవం నిర్లిప్తంగా.

రెండు రోజుల క్రితం తనకెన్నో విషయాలు చెప్పిన అవ్వ ఇకలేదు. అవ్వ విషయం ముందే తనకు జ్ఞప్తి వుంటే అవ్వ బ్రతికేది. పాపం ఎవరూ దగ్గర లేకుండా... దిక్కులేని చావు అవ్వది.

కళ్ళల్లోంచి నీళ్ళు జలజలా రాలాయి.

'ఈ లోకంలో ఏదీ శాశ్వతంకాదు. ఈ బంధాలు అనుబంధాలు... ఇవాళ అవ్వ... రేపు నేను... ఎల్లుండి మరొకరు... అచంచలమైన కాలవాహినిలో మనం చిన్నచిన్న నీటిబొట్లుగా కలసిపోతూ వుంటాం.

నాగయ్య వెదుక్కుంటూ రవీంద్రను సమీపించాడు. పరిస్థితి గ్రహించాడు.

"ఏ జన్మలోని బంధాలో ఒక్కోసారి మనల్ని తికమకపెడ్తాయి. అలా అని ఆలోచిస్తూ కూర్చునివుంటే ప్రయోజనం శూన్యం

అవ్వ దహనకర్మల విషయం నేను చూసుకుంటాను. మీరు వెళ్ళి విశ్రాంతి తీసుకోండి."

నాగయ్య మాటలకు ఏం సమాధానం చెప్పాలనిపించలేదు. మరోసారి అవ్వ శవంవంక చూసి నిట్టూర్పు విడిచి వడివడిగా నడుస్తూ వస్తూ వుంటే సముద్రం దగ్గర ఏదో పెద్దగా గొడవ జరుగుతోంది. అప్రయత్నంగా అతని కాళ్ళు అటువేపు కదిలాయి. ఎవరో ఒకతను ఎదురువస్తే విషయం ఏమిటని? ప్రశ్నించాడు. సముద్రం

ఒడ్డుకు ఎవరిదో స్త్రీశవం కొట్టుకు వచ్చిందట శవం మెడలో బంగారు సూత్రాలు వుంటే వాటిని ఎవరో దొంగిలిస్తూవుంటే వాడిని పట్టుకొని నాలుగు తగిలిస్తున్నారు అదీ విషయం.

బ్రతికున్న మనుషుల మీదేగాదు చచ్చిపోయిన శవాలమీద బంగారం కూడా దొంగతనం చేయించే దరిద్రం ఎంత ఘోరం.

రవీంద్ర వాళ్ళ దగ్గరకు వచ్చాడు. పదిమంది మనుషుల మధ్య ఒకడు. ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు కొడుతున్నారు. ఈ పదిమందిలో ఎవరూ దొంగబుద్ధిలేని నిజాయితీ పరులేనా? దొరికేవరకూ దొంగ ఎప్పుడూ దొరే. ఎదురుగా నిలబడ్డ దొంగ ముక్కుల్లోంచి రక్తం కారుతోంది. మానవుడు మానవత్వాన్ని మరిచిపోతున్నాడు.

రవీంద్రని గుర్తించి కొందరు ప్రక్కకి తప్పుకున్నారు మర్యాదకోసం.

"అతన్ని వదిలిపెట్టండి. సౌమ్యంగా పలికాడు రవీంద్ర.

"నాకంతా తెలుసు ఆ బంగారాన్ని తీసుకొని వాడిని వదిలిపెట్టండి..." దొంగ అనబడే వాడిని వదిలిపెట్టారు. దొంగ కృతజ్ఞతగా రవీంద్రవంక చూశాడు.

"నాతోరా" అన్నాడు రవీంద్ర. మెల్లగా రవీంద్రని అనుసరించాడు అతను.

"నీ పేరు?"

"శ్రీను"

"ఏం చేస్తుంటావు?"

"ఆకలేసినప్పుడు దొంగతనం."

"కష్టపడి పనిచెయ్యొచ్చుగా?" శ్రీనూ ముఖంలో అసహనం చోటుచేసుకుంది.

"ఏనా కొడుకిస్తాడు నాకు పని?" చిన్నగా అరిచి మళ్ళీ సర్దుకున్నాడు.

"ఎందుకని ఇవ్వరు?"

"చిన్నప్పుడే అబ్బా, అమ్మా గాలికి వదిలేస్తే గాలి మనిషిగానే పెరిగాను. సరదాగా మొదలైన దొంగతనాలు వృత్తిగా మారింది. కొన్నాళ్ళు బాగానే జరిగిపోయింది. ఒకసారి పట్టుబడ్డా. పోలీసులు ముక్కలిరగ బొడిచారు. వాళ్ళు పెట్టిన బాధలకి ఇక దొంగతనం ఛస్తే చేయకూడదనుకున్నాను.



## బాకీ

గోవిందరావ్‌ని అడిగాడు రమణమూర్తి—

"పశువుకన్నా హీనమైన వాళ్ళు తప్పితే చేసిన బాకీని ఎగ్గొట్టరు ఏమంటావ్?"

"అవునవును" అంగీకరించాడు గోవిందరావ్.

వెంటనే అన్నాడు రమణమూర్తి—

"అద్సరేగానీ, నువ్ మాధవరావ్‌కి రెండొందలివ్వాలట గదా? నిన్నడిగి తీస్కొని తనకివ్వమన్నాడు"

"... ...?!!"

—మోటూరి రాధ (సికిందరాబాద్)

జైల్లోంచి బైటకు వచ్చాను. వీడు దొంగ. వీడికి ఎవ్వరూ పని ఇవ్వకూడదని ఈసడించారు. నా పెళ్ళాం, బిడ్డల్ని బ్రతికించుకోవాలి అని వేడుకున్నాను. నిర్దాక్షిణ్యంగా కొట్టారు. అందుకే ఇక్కడి వాళ్ల అందరి మీదా కసిపెరిగింది. ఇక్కడే వుండి దొంగతనాలు చేస్తున్నా దొరికిననాడు దెబ్బలు తింటున్నా, దొరకనినాడు కావాల్సింది తింటున్నా.''

''ఏదైనా చిన్న వ్యాపారం పెట్టుకోకూడదూ?''

''వ్యాపారం అంటే మాటలా సామీ! దానికి పెట్టుబడి వుండాలి. నా గద్గర డబ్బులేదు.''

''పోనీ నీకు డబ్బు నేను ఇస్తాను. దొంగతనాలు మానేసి నీతిగా బ్రతుకుతావా

రవీంద్ర వంక నమ్మలేనట్లుగా చూశాడు శ్రీను.

''నిజంగానే చెబుతున్నాను'' మళ్ళీ చెప్పాడు రవీంద్ర.

శ్రీనూకి ఏం సమాధానం చెప్పాలో తెలీలేదు. అందుకే మౌనంగా నడుస్తున్నాడు

గెస్ట్‌హౌస్ రానే వచ్చింది. శ్రీనూని వరండాలో కూర్చోబెట్టి రవీంద్ర మేడమీదకు వెళ్ళి చెక్‌బుక్ తెచ్చి పదిహేను వేలకి చెక్ రాసి శ్రీను చేతిలో పెట్టాడు.

''పదిహేనువేలు...''

శ్రీనూ కళ్ళల్లో... నీళ్ళు... ఏం చెయ్యాలో ఏం మాట్లాడాలో తెలియక రవీంద్ర కాళ్ళమీద పడిపోయాడు.

''ఏం చేశానని...'' అంటూ శ్రీనూ భుజాలు పట్టుకుని లేపాడు రవీంద్ర.

''ముక్కూ ముఖం తెలీని వ్యక్తికి ఇంత డబ్బు ఇస్తున్నారంటే మీరెంత ధర్మాత్ములో అర్థం అవుతూనే వుంది. బాబూ... మీ ఫోటో కూడా ఒకటి ఇవ్వండి. రోజూ దండం పెట్టుకుంటాను.''

''ఫోటోపెట్టి దండం పెడితే అది కృతజ్ఞతా భావం కాదు. శ్రీనూ! నేను ఇచ్చిన ఈ డబ్బును సద్వినియోగంచేసి, నీ కాపురాన్ని గుట్టుగా నెట్టుకు వస్తేనే చేసిన మేలుకు ప్రతిఫలం దక్కినట్లే....''

''మీరు చెప్పినట్లుగా ఈ రోజునుంచి క్రొత్త జీవితం ప్రారంభిస్తాను'' నమస్కారం చేసి కన్నీళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు శ్రీను. రవీంద్ర తన రూంలో కొచ్చి సోఫాలో చేరగిలపడ్డాడు.

* * * * *

రవీంద్ర ఓ నిర్ణయానికి వచ్చాడు. ప్రకృతి బీభత్సాలకు జననష్టం కలుగకుండా ఉండటానికి తీర ప్రాంతాలలో పెద్దపెద్ద బిల్డింగ్స్ నిర్మించ తలపెట్టిన ఓ సేవాసమితికి ఐదులక్షలు ధన సహాయం చేశాడు.

ఇన్ని రోజులూ నరకయాతన తనలోతానే అనుభవించాడు. ఈ జబ్బు ముట్టేయక ముందు. ఈ బాధకప్పేయకముందు తనో సరదా జీవి. నీరజను ప్రేమించాడు. పార్కులు, పిక్‌నిక్‌లు, సినిమాలూ, సీ ఫోర్‌లు ఒకటేమిటి ఎన్నో ఆనందపు అనుభవాలు అనుభవించాడు. ఒక్కగానొక్క కొడుకు. కోటీశ్వరుని ఏకైక సంతానం తను.

ఇక తనకి ఈ బాహ్య ప్రపంచంలోవున్న సంబంధం అట్టేకాలం లేదు.

మంచం మీద నీరసంగా వాలిపోయాడు.

తెరలు తెరలుగా నొప్పి. బెడ్‌మీద దెబ్బతిన్న పాములా గిలగిలా కొట్టుకుంటున్నాడు. నోట్లోంచి రక్తం కదుళ్ళు కదుళ్ళుగా పడసాగింది. నాగయ్య హడావుడిగా వచ్చి వేయాల్సిన మందులు వేశాడు. కాస్సేపటికి కొద్దిగా విశ్రాంతి. నీళ్ళు తెచ్చి నాగయ్య గదంతా శుభ్రంగా కడిగి తుడిచాడు. రవీంద్రకి అంత బాధలోనూ నాగయ్య ఉదాసీనత ఆశ్చర్యం కలిగించింది.

"నాగయ్యా..."

"ఏమిటి బాబూ?"

"నాన్నవాళ్ళకి టెలిగ్రాం ఇవ్వు. వెంటనే బయలుదేరి రమ్మని నీరజను కూడా పిలిపించు."

"అలాగే బాబూ..."

"నాగయ్యా! నీకు ఇంతవరకూ తెలియని విషయం ఇంకొకటి వుంది!"

"నాకంతా తెలుసుబాబూ. మీరు ఇక్కడికి ఎందుకు వచ్చారో... మీకు ఏమైందో కూడా..."


జాలిగా చూస్తున్న నాగయ్య చూపులు రవీంద్ర గుండెల్ని కోసేస్తున్నాయి.

ఆ జాలి చూపులకు భయపడే ఇంతదూరం తనే పరిగెత్తుకొని వచ్చాడు. అనుక్షణం తనని వెంటాడి, వేధించి, నలిపేసే చూపులు.

"బాబూ! మీకూ తెలీని విషయం ఒకటి చెప్పమంటారా? అమ్మాగారు, నాన్నగారు ఇప్పటికి చాలాసార్లు ఇక్కడికి వచ్చారు. మీ యోగక్షేమాలు కనుక్కున్నారు. బాధతో అలసి అమాయకంగా నిద్రపోతున్న మిమ్మల్ని మనసారా చూసి వెళ్ళిపోతూ వుండేవాళ్ళు."

రవీంద్రకు మాటలు పెగలడంలేదు. నాగయ్యకి మౌనంగా మనస్కారం చేశాడు.

"వద్దుబాబూ మీలాంటి పెద్దోళ్ళు మాబోటి పేదోళ్ళకు చెయ్యెత్తి దండం ఎట్టవద్దు అయినా నేనేం చేశానని? మీ ఇంటి నౌకరుగా నా బాధ్యత నేను నిర్వహించాను. మన బాధ్యతలను మనం నిర్వహించడంలో గొప్పేముంది బాబూ. వెళ్ళి టెలిగ్రాం ఇచ్చివస్తా...."



## ఆత్మహత్యా వో పజిల్

అది 1926వ సంవత్సరం. బుడాపెస్ట్‌లోని ఓ హోటల్‌లో పనిచేసే సర్వర్ ఆత్మహత్య చేసికొన్నాడు. విషయం తెల్సికొన్న పోలీసులు రంగంలోకి దిగి అతడి ఇల్లంతా వెతకగా తాము ఆత్మహత్య చేసికొన్నందుకు కారణం వ్రాసిన కాగితం వారికి దొరికింది! సంతోషంగా కాగితం విప్పిన పోలీసులు తెల్లముఖం వేశారు. దానికి కారణం అదొక క్రాస్‌వర్డ్ పజిల్ కావటమే! దానిని దినపత్రికలలో ప్రచురించి ప్రజల సహాయం అడగాల్సి వచ్చింది పోలీసులకు!

—జూపిటర్

నాగయ్య వెళ్ళిపోయాడు.

రవీంద్ర కాగితం కలం తీసుకున్నాడు. గజిబిజిగా వున్న భావాలను ప్రోదిచేసుకుంటూ వ్రాసుకుపోతున్నాడు. ఆరిపోయే దీపానికి వెలుగెక్కువలా వచ్చేస్తోంది ఓపిక.

"తప్పిపోయిన శాంతి కోసం తపించి పోవడమేగా మనపిప్పుడు చేస్తున్నది. నాభిలో ఆహారాన్ని పెట్టుకువెదికే వెర్రిబాగుల కస్తూరి మృగాలం మనం.

కవిత్వానికి కన్నెచెర చిరిగిపోయి, ఏనాడో శీలం పోగొట్టుకున్నా! దానికి పట్టు చీరలు కట్టి పతివ్రత ముసుగేయడం ఎందుకు! విత్తనంలోంచి మొలక జీవం పోసుకునేటపుడు అనుకోదు తాను మరో జన్మ ఎత్తుతున్నానని.

రక్తపు మందుగులో ఉద్యమం ఉరితీయబడినపుడు తెలియదు రేపటికి అదో సిద్ధాంతమై వెలుగుతుందని. ఏ భాషలో చెప్పినా మృత్యు రహస్యం తెలీని ప్రశ్నే. విశ్వమంతా ఏదో తెలీని ఆకర్షణలో తిరుగుతోంది. అదేమిటో తెలిస్తే ఇన్నిదారులెందుకు? ఎన్నో ఆయుధాలున్న దేముళ్ళను పూజిస్తూ ఏ ఆయుధమూలేని బుద్ధుడ్ని దేశంనుంచి పంపించారు. ఎందరో మహనీయులు

ఎన్నో ప్రభావాల ప్రవాహాలు

మనిషి అసలు ఎందుకుపుట్టాలి?

పుట్టిన మనిషి ఎందుకు చావాలి?

చచ్చిన మనిషికి మళ్ళీ మనుగడ లేదెందుకు?

లేని దాంట్లోంచి వున్నది వస్తోన్నది ఎలా?

కర్మఫలం ఒకవేపు

జీవశాస్త్ర పరిణామం ఒకవేపు

మనఃశాస్త్రం ఒకవేపు

మత ప్రపంచం మరోవేపు

'మనసు'కు ఆకారం ఎలా వుంటుంది?

'తెలివి'కి కొలమానం ఎంతవరకు ఉంటుంది?

.........."

మగతక్రమ్ముకు రాగా రాస్తూ రాస్తూనే రవీంద్ర కోమాలోకి వెళ్ళిపోయాడు.

* * * * *

ఎప్పటినుంచో కోమాలోవున్న రవీంద్ర మెల్లగా కళ్ళు తెరిచాడు. ఆ కళ్ళు ఒక్కసారి మెరిశాయి. ఎదురుగా తన తండ్రి, తల్లి, తన బంధువులు, నౌకర్లు, నీరజ అందరూ ఆప్తులే!

అందరికళ్ళల్లో నీళ్ళు నిండుకుంటున్నాయి. నీరజను దగ్గరకు రమ్మన్నట్లుగా సైగ చేశాడు.

నీరజ మెల్లగా వచ్చింది.

"ఏడుస్తున్నావా?" చిన్నగా గొంతు పెగల్చుకుని అడిగాడు. "ఊహూ! నేనెక్కడ ఏడుస్తున్నాను" అంది చీర కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ.

'ఓ కవి ఏమన్నాడో తెలుసా?' ఓ చెలీ, నా సమాధిపై వేయడానికి నీకు పువ్వులు దొరకక పోతే నీ కన్నీళ్ళు అనే ఆనంద భాష్పాలను రాల్చు' అన్నాడు. అందుకే అప్పుడే కన్నీళ్ళను వృధా చేసుకోకు."

రవీంద్ర మాటలకు నీరజకు ఉప్పెనలాంటి వెల్లువ కళ్ళల్లోంచి పొంగింది. చీరకొం

గు నోటికి అడ్డం పెట్టుకొని ఇక అక్కడ నిలువలేక పరుగుతీసింది.

తన పరిస్థితి తన వాళ్ళ గుండెల్ని రంపపుకోత కోస్తుందని తెలుసు. అసలు ఎవరికీ కబురు చేయకుండానే ప్రశాంతంగా చచ్చిపోదాం అనుకున్నాడు తను. కానీ మనిషిగా పుట్టినందుకు, ఈ మమతలు గుండెల్ని తాకి స్పందన కలగచేస్తున్నందుకు, చివరిసారిగా తన వాళ్ళని చూడాలన్న కోరికతో అందర్నీ పిలిపించాడు.

ఇప్పుడు తన పరిస్థితికంటే వాళ్ళ పరిస్థితి జాలి గొల్పుతోంది. వాళ్ళనందరినీ దగ్గర కూర్చోబెట్టుకొని ఏదేదో చెప్పాలని మనసారా మాట్లాడాలని ఆరాటంగా వుంది. మాట్లాడేశక్తి తను ఉన్న కొద్దీ కోల్పోతున్నాడు.

కళ్ళు మగతగా మూతలు పడుతున్నాయి.

''నాగయ్యా! నన్ను తీసుకెళ్ళి బాల్కనీలో కూర్చోబెట్టవూ.!'' అర్ధింపు స్వరంతో బలవంతంగా అనగలిగాడు.


తన తండ్రి డాక్టర్‌తో ఏదో మాట్లాడుతున్నాడు.

''ఆరిపోతున్న దీపానికి ఇంకా చమురుపోసి బతికించాలన్న ఆశ.''

దూరంగా సముద్రుడు ఘోష పెడుతున్నాడు. చెట్లు గజ్జెలుకట్టి నాట్యం చేస్తున్నాయి. శివాలయం నిశ్శబ్దంగా నిలబడివుంటే సన్నటి గాలికి చిరుగంటలు సన్నగా మోగుతున్నాయి. పాత పాకల స్థానంలో అప్పుడే కొత్తపాకలు వెలిశాయి. అంతా లయబద్ధమైన చైతన్యం. ఒక్కరోజులో జీవకళ కోల్పోయి, మళ్ళీ ఒక్కరోజుతో జీవకళను పుంజుకునే శక్తి ప్రకృతికే వుంది...

మనిషి డబ్బు సంపాదించటానికి ఆరాటపడతాడు. కానీ, కళాకారుడు 'కళా సృజన' కోసం తపించిపోతాడు. కళకూడా ఒక వరం లాంటిదే కళకు చావులేకపోవడమే మానవ జాతికి స్మృతి చిహ్నం.

శ్రీశ్రీ... చలం... దేవులపల్లి... తిలక్... బుచ్చిబాబు... రఫీ... సైగల్... ఘంటసాల పోయినా... బతికేవున్నారు.




రాజ్యకాంక్షగల రాజులందరూ ఎన్ని రాజ్యాలు సంపాదించినా వాళ్ళ సమాధులతోపాటుగా వాళ్ళ పేర్లు కూడా సమాధి అయిపోయాయి. కానీ, కళని పోషించిన కళాకారుల్ని గౌరవించిన రాజులు దేశ చరిత్రలో నేటికీ సజీవంగానే నిలిచిపోయారు.

ఇప్పుడు తను చచ్చిపోయినా తన పేరు బ్రతికే వుంటుందా? తన పేరు మీద బడి వెలుస్తోంది. కొద్దిరోజుల్లోనే ఆ ఎదురుగా కనిపించే పాకల స్థానంలో కొత్త ఇళ్ళు లేస్తాయి. అందరూ కాకపోయినా ఏ వ్యక్తో దీపం వెలిగిస్తూ తన పేరు తలచుకుంటే చాలు. తను ఏదేదో అన్వేషించాలనుకున్నాడు. అన్వేషణ పూర్తికాకుండానే చచ్చిపోతున్నాడు.

నాదేశంలో వ్యత్యాసాలు ఉండొచ్చు. పేదరికం వుండొచ్చు. అభివృద్ధి లేని ఆర్థిక వ్యవస్థ ఉండొచ్చు.

''ప్రపంచం అంతా పొగిడే సంస్కృతి, సాంప్రదాయం, అద్భుతమైన కళలు, కళాకారులు, మనసు ఊయలనూపే ప్రకృతి అంతా నా దేశంలోనే వున్నాయి. అందుకే మళ్ళీ ఈ దేశంలోనే పుడతాను. నా అన్వేషణ సాగిస్తాను...''

రవీంద్ర కళ్ళల్లోంచి ప్రాణం... పోయి ప్రకృతిలో అదృశ్యమైపోయింది.



డిజైన్: జి.దుర్గ (హైదరాబాద్)